క్లుప్తంగా

తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్ మంగకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హాలియా : పట్టణంలోని బీసీ బాల, బాలికల కళాశాల విద్యార్థులకు వసతిగృహాలను ఏర్పాటు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మంగకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధికార ప్రతినిధి బొడ్డు వెంకట్, నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు మోర మధు యాదవ్, సతీష్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు జోగు రమేష్, కొండల్, యాదగిరి, లాలయ్యగౌడ్, అనిల్‌గౌడ్, అరవింద్ ఉన్నారు.

మార్కెట్ చైర్మన్ చంద్రారెడ్డికి సన్మానం


చంద్రారెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకం కావడంతో మంగళవారం పీఆర్‌టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో అదేవిధంగా బెజ్జికల్ గ్రామ పాలకవర్గం, వెంకటసాయి రైస్ యాజమాన్య ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో బెజ్జికల్ సర్పంచ్ గజ్జెల కోటిరెడ్డి, ఇండ్ల జానకిరాములు, ఇంజం రాంరెడ్డి, మెరుగు నాగేందర్, పీఆర్‌టీయూ నాయకులు బాలాజీనాయక్, కిశోర్‌నాయక్, వెంకన్ననాయక్, వెంకటేశ్వర్లు, విష్ణుకుమార్ పాల్గొన్నారు.

సంతకాల సేకరణ


సంతకాల సేకరణలో పాల్గొన్న నాయకులు

హాలియా : బీసీల జనాభా రిజర్వేషన్ల కోసం బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆదిమల్ల వెంకటేష్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైస్‌ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, ట్రెజరీ రేపాక నర్సింహ, వివిధ మండలాల అధ్యక్షులు మధు, రమేష్, ముత్యాలు, సేవానాయక్, బీవీఎఫ్ కన్వీనర్ మహేష్, మండల కన్వీనర్ నగేష్, శంకర్‌యాదవ్ ఉన్నారు.

ప్రలోభాలకు గురిచేయడం తగదు


మాజీ సర్పంచ్ ఎల్లమ్మను సీపీఎంలోకి ఆహ్వానిస్తున్న శశిధర్‌రెడ్డి

మిర్యాలగూడ : కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ కార్యకర్తలను ప్రలోభాలకు గురిచేయడం తగదని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేములపల్లి మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జెర్రిపోతుల ఎల్లమ్మను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోగా ఆమె తిరిగి సీపీఎం పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ పాదూరి గోవర్ధని, రెమడాల భిక్షం, బొమ్మగాని శ్రీను, వల్లమల్ల ఎల్లయ్య, మట్టయ్య, సైదులు, నాగమ్మ, మిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని బాలాజీనగర్‌లో గల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతి ఏడాది ఈ మాసంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుంటారు. వారం రోజుల పాటు సాగే ఈ ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తుంటారు. అదే విధంగా మేడారం, కోదండాపురంలో జరిగే శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. కల్యాణంతో పాటు రథోత్సవం నిర్వహిస్తారు. జాతరలో ప్రత్యేక ఆకర్షణగా ఆటల పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిలుస్తున్నాయి.

బ్రహ్మోత్సవాల ముఖ్య ఘట్టాలు..
బాలాజీనగర్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు (బుధవారం) డేరా కార్యక్రమం, గురువారం విఘ్నేశ్వరస్వామి పూజ, శుక్రవారం సీతారాముల కల్యాణోత్సవం, శనివారం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే మేడారంలో ఈనెల 27నఉదయం 3గంటలకు స్వామి వారి కల్యాణం, 29న ఉదయం 3గంటలకు రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కోదాడాపురంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 13న స్వామి వారి కల్యాణం నిర్వహిస్తారు.

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

- పలు పాఠశాలల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జాతీయ బాలికా దినోత్సవం


మిర్యాలగూడ టౌన్ : విజేతలకు బహుమతులు అందజేస్తున్న సీడీపీఓ మమత

దేవరకొండ : బాలికలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఏసీడీపీఓ భాగ్యమ్మ అన్నారు. మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని మండల పరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం వివిధ చట్టాలపై ఆమె అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధ, విజయలక్ష్మి, చిట్టెమ్మ, అంగన్‌వాడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : ఐసీడీఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని పెద్దవూర మండలం నందికొండ మున్సిపాలిటీలోని హిల్‌కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలకు బాల్యవివాహాలు అనంతర పరిణామాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దార పాండయ్య, సీడీపీఓ పద్మావతి, సూపర్‌వైజర్లు వెంకాయమ్మ, గౌసియాభేగం, వెంకటయ్య, ప్రసన్నలక్ష్మి, సైదమ్మ, మానస ఉన్నారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, హెడ్ కానిస్టేబుల్ మహ్మద్ జిలానీ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పసుపులేటి శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం అబ్బాస్ అలీ పాల్గొని మాట్లాడారు. అనంతరం కరాటే పోటీలో శిక్షణ పొందుతున్న వారికి బహుమతులు అందజేశారు. కార్యకమంలో డాక్టర్ ఉపేందర్, ఫరీదాబేగం, కరాటే శిక్షకులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

బాలురతో సమానంగా బాలికలను చూడాలి
పెద్దవూర : తల్లిదండ్రులు, సమాజం బాలురతో సమానంగా బాలికలను చూడాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బాషిపాక కమలాభాయి అన్నారు. మంగళవారం మండలంలోని పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల, పెద్దవూర జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కె.శ్రీనివాస్, బాణావత్ సక్రునాయక్, ఉపాధ్యాయులు ఏ.శైలజ, చంద్రమణి, పుష్ప, సరోజినిదేవి, రాజ్యలక్ష్మి, పద్మ, జ్యోతి, చైతన్య పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి పి.సరళమ్మ మాట్లాడారు. అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ, శారద, విజయలక్ష్మి, వరలక్ష్మి, తారకమ్మ, విమల, ఈదమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చేస్తే చర్యలు తప్పవు
మిర్యాలగూడ టౌన్ : పిల్లలకు బాల్య వివాహాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని మిర్యాలగూడ అర్బన్ సీడీపీఓ మమత అన్నారు. మంగళవారం పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో గల బాలికల గురుకుల పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమంతో పాటు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు లీలాకుమారి, సీహెచ్ పద్మ, మాధవి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శారధ, వైస్ ప్రిన్సిపల్ నాగమణి, పీటీ సురేఖ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులున్నారు.

తుంగపాడు ప్రభుత్వ పాఠశాలలో..
మండలంలోని తుంగపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో-బేటి పడావో కార్యక్రమంతో పాటు జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో అర్బన్ సీడీపీఓ మమత పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నజీమాబేగం, పి.రేవతి, మాధవి, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్ టి.కవిత, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం పి.శ్రీవాణి, ఉపాధ్యాయులు సమత, షహనాజ్, సుధ, అంగన్‌వాడీలు ఉన్నారు.


హాలియాలోని బీసీ గురుకుల పాఠశాల్లో విద్యార్థులతో ఎంపీపీ సుమతి, ఉపాధ్యాయులు


కొండమల్లేపల్లి : ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, ఐసీడీఎస్ సిబ్బంది, ఉపాధ్యాయులు

మిర్యాలగూడ టౌన్ : ఆడపిల్లలను రక్షించడంతో పాటు వారిని మంచిగా చదివించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు సీహెచ్ పద్మ, మాధవి, లీలాకుమారీ అన్నారు. మంగళవారం బాలికల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సీతారాంపురంలో గల నవజీవన్ స్కూల్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం విజయకుమారి, అంగన్‌వాడీ టీచర్ల విజయ, గౌసియా, నజామా పాల్గొన్నారు.


దేవరకొండ : మాట్లాడుతున్న ఏసీడీపీఓ భాగ్యమ్మ



నాగార్జునసాగర్ : మాట్లాడుతున్న పాండయ్య

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్


కొండమల్లేపల్లి : చింతకుంట్లలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

కొండమల్లేపల్లి : గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని చింతకుంట్ల గ్రామంలో రూ.1.34కోట్ల వ్యయంతో చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, గ్రామంలో మన ఊరు - మన ప్రభుత్వం - మన పథకాలు కార్యక్రమంలో భాగంగా రూ.27లక్షలతో, కొర్రోనితండాలో రూ.30లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు, అలాగే మండలంలోని దేశ్‌ముఖ్‌కుంట గ్రామంలో రూ.7.50లక్షలతో చేపడుతున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ.16లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమమంలో ఎంపీపీ దూదిపాల రేఖారెడ్డి, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, పస్నూరి యుగంధర్‌రెడ్డి, రమావత్ దస్రూనాయక్, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్‌యాదవ్, రాంబాబునాయక్, లింగంయాదవ్, వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్లు, లాలునాయక్, సర్పంచ్ రుద్రమ్మ, కృష్ణ, వెంకటయ్య, సత్యనారాయణ, ఇద్దయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకంపై పేర్లు లేకపోవడం శోచనీయం
చింతకుంట్ల గ్రామపంచాయతీ భవన శిలాఫలకంపై ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పేర్లు లేకపోవడం శోచనీయమని ఉప సర్పంచ్ ఏకుల సురేష్ వాపోయారు. భవనం నిర్మాణానికి అదనగా అయిన ఖర్చును గ్రామపంచాయతీ నిధుల నుంచి సేకరించి భవనాన్ని పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే భవనాన్ని ప్రారంభించగా శిలాఫలకంపై పేర్లు లేకపోవడంతో ప్రోటోకాల్ పాటించకపోవడం పట్ల అధికారుల తీరును తప్పుపట్టారు. మహిళా ప్రజాప్రతినిధులకు బదులుగా వారి భర్తల పేర్లు శిలాఫలకంపై ఎలా వేయిస్తారంటూ ప్రశ్నించారు.

చంద్రన్న ఆశయ సాధనకు కృషి చేయాలి
దేవరకొండ : దేవరకొండ మాజీ సర్పంచ్ హన్మంతు చంద్రన్న ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం చంద్రన్న 18వ వర్ధంతిని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చంద్రన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హన్మంతు వెంకటేష్‌గౌడ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, రాఘవాచారి, పున్న వెంకటేశ్వర్లు, శిరందాసు కృష్ణయ్య, ముత్యాల సర్వయ్య, తరుపతయ్య, రాజు, కృష్ణ, శ్రీనివాస్‌గౌడ్, చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు, తదితరులు ఉన్నారు.

పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని షాబునగర్‌లో రూ.5.50కోట్ల నిధులతో నూతన నిర్మిస్తున్న వైకుంఠధామం, సీతారాపురంలోని 44వ వార్డులో రూ.8లక్షలతో నూతన డ్రెయినేజీ నిర్మాణం, ఇందిరమ్మ కాలనీలోని 6వవార్డులో రూ.30లక్షలతో నూతన డ్రెయినేజీ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ అందించే సహకారంతో పట్టణాన్ని మరింత సుందరంగా మార్చేందుకు అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్ర విష్ణు, ప్రజారోగ్య ఎస్‌ఈ వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్,


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునచారి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బాసాని గిరి, షేక్ జావిద్, మలగం రమేష్, సాధినేని శ్రవంతిశ్రీనివాస్, నిరంజన్‌రెడ్డి, ఇలియాస్, రమేష్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. మండలంలోని పిల్లిగుండ్లతండాలో మంగళవారం నిర్వహించిన శ్రీ గణపతి, దత్తాత్రేయ, వేంకటేశ్వర, ఆంజనేయ, నందీశ్వర విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా దేవాలయాలను నిర్మించుకోవడం సంతోషకరమని, దైవకార్యంలో రాజకీయాలను దూరం పెట్టాలని సూచించారు. ఈ సందర్భంగా జానారెడ్డిని గ్రామస్తులు, ఆలయ ప్రధాన పూజారులు శాలువాతో ఘనంగా సత్కరించారు.


జానారెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు, అర్చకులు

కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్, నాయకులు పగడాల నాగరాజు, మునినాయక్, కృష్ణ, లాలు,ముని, జబ్బార్, చందర్ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

దేవరకొండ : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలని దేవరకొండ ఎంఈఓ మాత్రునాయక్ అన్నారు. పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో కొనసాగుతున్న క్రీడాపోటీలను మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రాజ్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపల్ నవీన్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

హాలియా : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఎస్‌ఐ క్రాంతికుమార్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని ఆకాంక్ష హైస్కూల్‌లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మోదాల రవీందర్, వైస్ ప్రిన్సిపల్ మహ్మద్ కరీం, ఉపాధ్యాయులు సతీష్, రాజు, చంద్రశేఖర్, నరేష్, కార్తీక్ , విద్యార్థులు పాల్గొన్నారు.


దేవరకొండ : విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న ఎంఈఓ

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని ధర్నా


మిర్యాలగూడ టౌన్ : ధర్నా నిర్వహిస్తున్న బీసీ సంఘాల నాయకులు, విద్యార్థులు

మిర్యాలగూడ టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ హాజీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అనేక మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుతున్నారని, విడుదల కాకపోవడంతో ముందుగా మీరే చెల్లించాలని విద్యార్థులకు కళాశాల యాజమాన్యాలు హుకుం జారీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధర్నాలో బీసీ సంఘం రాష్ట్ర నేతలు పగిడి జీడయ్య, పాలగాని వెంకట్‌గౌడ్, అజయ్‌కుమార్, లింగయ్య, అనిల్, రాజేష్, రాంబాబు, ఉమ, స్వప్న, శైలజ, జ్యోతి పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు విడుదల చేయాలని భిక్షాటన
దేవరకొండ : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు విడుదల చేయాలని కోరుతూ మంగళవారం పట్టణంలో ఏబీవీపీ నాయకులు విద్యార్థులతో కలిసి భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యలమల గోపిచంద్ మాట్లాడారు.. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్యక్రమంలో శ్రీకాంత్, శివ, ప్రభు, శ్రావ్య, నందిని తదితరులున్నారు.

‘ఆర్టీసీ’లోనే సురక్షిత ప్రయాణం

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం ఉంటుందని, ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలలో ప్రయాణించి ప్రమాదాలకు గురికావద్దని మిర్యాలగూడ ఆర్టీసీ డిప్యూటీ మేనేజర్ వీరబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఆర్టీసీ స్టేషన్ మేనేజర్ భిక్షమయ్య ఆధ్వర్యంలో ‘ప్రజల వద్దకు బస్సు’ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేయి ఎత్తిన చోట బస్సులను ఆపాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పలువురు ప్రయాణికులు మాట్లాడారు. దూర ప్రాంతాలైన హైదరాబాద్‌కు వెళ్లాలంటే బస్టాండ్ రావాల్సి వస్తుందని, పట్టణంలోఆయా ప్రాంతాల నుంచి బస్టాండ్‌కు రావాలంటే ఇబ్బందిగా ఉంటుందని, లోకల్ బస్సును ఏర్పాటు చేస్తే నిత్యం ఈదులగూడెం చౌరస్తా, రామచంద్రాగూడెం, రైల్వేస్టేషన్‌కు బస్సులు నడిపాలని కోరారు. సూర్యాపేట, మాడుగులపల్లి, వేములపల్లికి వెళ్లేందుకు గతంలో అనేక బస్సులు ఉండగా ఇప్పుడు వాటిని తగ్గించారని, దీంతో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు తెలిపారు. ఈ విషయంపై స్పందించిన డిప్యూటీ మేనేజర్ వీరబాబు మాట్లాడుతూ.. బస్టాండ్‌కు వచ్చే ప్రతి బస్సు ప్రధాన కూడళ్లలో నిలపనున్నట్లు, ఆర్టీసీ బస్‌పాయింట్ల వద్ద నిలుపుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీని అందరూ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తదితరులున్నారు.

కంటి వెలుగుపై విస్తృత ప్రచారం కల్పించాలి

హాలియా : కంటి వెలుగు కేంద్రాలకు ఎక్కువ మంది ప్రజలు హాజరయ్యేలా క్షేత్రస్థాయి సిబ్బంది ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ కేశ రవి వైద్యసిబ్బందిని ఆదేశించారు. మండలంలోని చల్మారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించి మాట్లాడారు. కేంద్రం పరిధిలోని ప్రజలు శిబిరానికి తరలివచ్చేలా ఆశ, ఆరోగ్య కార్యకర్తలు ప్రోత్సహించాలన్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న వారి వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ, కంటి వెలుగు మెడికల్ ఆఫీసర్ నితిన్, మెడికల్ సిబ్బంది వెంకటేశ్వర్లు, నాగరాజు, సైదమ్మ, సరోజా, ఆశకార్యకర్తలు ఉన్నారు.

పెద్దవూర : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది పారదర్శకంగా నిర్వహించాలని డిప్యూటీ డీహెచ్‌ఎంఓ డాక్టర్ రవి అన్నారు. మంగళవారం మండలంలోని బట్టుగూడెంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఆయన వెంట శ్రీనివాసస్వామి, మండల వైద్యాధికారి డాక్టర్ నగేష్, వెంకటస్వామి, సూపర్‌వైజర్లు శ్రీనివాస్, స్టెర్లా, సిబ్బంది, ఆశలు ఉన్నారు.


పెద్దవూర: బట్టుగూడెంలో కంటివెలుగును పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రవి

కంటి వెలుగుతో కంటి సమస్యలకు పరిష్కారం
మిర్యాలగూడ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో కంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సర్పంచ్ చింతరెడ్డి మహేశ్వరియాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం మాడుగులపల్లి మండలం ధర్మాపురంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దండా జితేందర్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్, ఎంపీటీసీ దశరధ, వైద్యులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్ : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ కార్యాలయం డీఏఓ రాధ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో ఆమె కంటి పరీక్షలు చేయించుకున్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి
త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లిలో గల రెడ్డీస్ పరిశ్రమల్లో నిర్మించే అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని బీజేపీ శక్తి కేంద్రం అధ్యక్షుడు కొప్పు సోమయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామస్తులకు మంగళవారం గ్రామ సర్పంచ్ ఠాకూర్ బాలరాణి బాయి, పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు.

ట్రాక్టర్ ర్యాలీని విజయవంతం చేయాలి
మిర్యాలగూడ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 26న పట్టణంలో చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకుడు పాల్వాయి రాంరెడ్డి అన్నారు. మంగళవారం వేములపల్లి మండల కేంద్రంలో ట్రాక్టర్ ర్యాలీ కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, ఎంపీటీసీ చల్లబొట్ల చైతన్య, ప్రణీత్‌రెడ్డి, పుట్టల సైదులు, వెంకన్న పాల్గొన్నారు.

ఎంపీటీసీని హేళనచేసి మాట్లాడటం సరికాదు
డిండి : మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో పలు సమస్యలను పరిష్కరించాలని సభాదృష్టికి తీసుకొచ్చిన ఎంపీటీసీ ఏటీ.రాధికను ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ హేళన చేసి మాట్లాడటం సరికాదని బీజేపీ దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

రేపటి నుంచి క్రికెట్ టోర్నమెంట్
డిండి : మండల పరిధిలోని వీరబోయనపల్లి(కిష్టంపల్లిగేటు) సమీపంలో గురువారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వరికుప్పల శేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ జాతీయ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్‌నాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్‌లాల్ నాయక్, మండలాధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్‌రెడ్డి హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే వారు వివరాలకు 7981950310ను సంప్రదించాలన్నారు. సమావేశంలో వెంకటేష్, సైదులు, రాజు, సాయి ఉన్నారు.

సింగం సైదులుకు నివాళి
త్రిపురారం : మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సింగం సైదులు రెండో వర్ధంతిని మంగళవారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అంబటి రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, నగేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆత్మరక్షణకు కరాటే అవసరం
తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ఆడపిల్లలు తమను తాము రక్షించుకునేందుకు కరాటే చాలా అవసరమని ఎస్‌ఐ పెదపంగ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కరాటే శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం నోవ, కస్తూరిబా పాఠశాల ఎస్‌ఓ శ్వేత, కరాటే మాస్టర్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు మధు, మోతీలాల్, జగన్, సునీత, పార్వతమ్మ, రాహెల్‌కుమారి, లచ్చిరాం ఉన్నారు.

నోట్‌పుస్తకాలు అందజేత
మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వీర్లపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం బంజారా మహిళా ఎన్‌జీఓ డాక్టర్ ఆనంద్, హరిప్రియ సంయుక్తంగా నోట్ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శంకర్, హరిత, ఈసీ గోపాల్, సుజాత, గోవింద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ
డిండి : మండల పరిధిలోని గోనకోల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం దేవరకొండ మాజీ సర్పంచ్ హన్మంతు చంద్రన్నగౌడ్ 18వ వర్ధంతిని పురస్కరించుకొని చంద్రన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లె మంజుల శైలేష్, దేవరకొండ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు రాజేష్, కొమ్మినేని ఆంజనేయులు, హెచ్‌ఎం యాదయ్య, చంద్రన్న ఫౌండేషన్ సభ్యులు హన్మంతు శ్రీనివాస్‌గౌడ్, యోసాబు పాల్గొన్నారు.

ఆలయ పునః ప్రతిష్ఠ కరపత్రం ఆవిష్కరణ
మిర్యాలగూడ : అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఈనెల 28నుంచి వచ్చే నెల 3వరకు నిర్వహించనున్న శ్రీస్వయంభూ మహిషాసురమర్దిని అమ్మవారి ఆలయ పునః ప్రతిష్ఠ, మహా కుంభాభిషేక మహోత్సవ కరపత్రాన్ని, ఫిబ్రవరి 1న స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు మైదానంలో జరిగే శ్రీభీష్మఏకాదశి ప్రయుక్త శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర విరాట్ పారాయణం కరపత్రికను మంగళవారం స్థానికంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, జిల్లా రైతుబంధు సమితి సభ్యుడు కుందూరు వీరకోటిరెడ్డి, సర్పంచ్ మర్రెడ్డి, గుండా సీతారామయ్య, మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అశోక్, శ్రీనివాస్, సైదిరెడ్డి పాల్గొన్నారు.

నిరాహార దీక్ష విరమణ
హాలియా : మండలంలోని పంగవానికుంటలో రోడ్డును ఆక్రమించుకుని దారిలో పోసిన రాళ్లను తొలంగించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినా తొలగింపజేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన చెన్ను అరుణ, గోవిందరెడ్డి దంపతులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద సోమవారం నిరాహార దీక్ష చేపట్టారు. మంగళవారం దీక్ష విషయం తెలుసుకున్న సీఐ గాంధీనాయక్ దీక్ష వద్దకు చేరుకుని విరమించాలని కోరినప్పటికి బాధితులు భీష్మించి కూర్చోవడంతో డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డికి సీఐ ఫోన్ చేసి జరిగిన సంఘటన విషయాన్ని తెలిపారు. కోర్టు ఆర్డర్‌లో నాలుగు వారాల గడువు ఉందని అదిపూర్తి కాగానే సమస్యను పరిష్కరిస్తామని డీపీఓ హామీ ఇవ్వడంతో ఎంపీడీఓ లక్ష్మి సమక్షంలో నిమ్మరసం ఇచ్చి బాధితులను దీక్ష విరమింపజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కున్‌రెడ్డి నాగిరెడ్డి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, ఐద్వా సీనియర్ నాయకురాలు గంగా రాధమ్మ, జిల్లా అధ్యక్షురాలు వరలక్ష్మి, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, ధనమ్మ, వెంకన్న ఉన్నారు.

ఘనంగా భక్తమార్కండేయ జయంతి
నాగార్జునసాగర్ : మున్సిపాలిటీలోని పైలాన్‌కాలనీలో భక్తమార్కండేయ మహర్షి జయంతిని మంగళవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గంజి వెంకటేశ్వర్లు, అర్చకులు శ్రీపాదశాస్త్రి పద్మశాలి సంఘం నాయకులు ఈశ్వరయ్య, రవి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భక్త మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో జాతీయ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు యల్లందుల కృష్ణవేణి, జిల్లా యువజన విభాగ కార్యదర్శి చిదిరాల ప్రవీణ్, తిరందాసు సత్యనారాయణ, రమేష్, కుమార్, పట్టాభిరామయ్య, లక్ష్మి, వెంకటేశ్వర్లు, రూపాదేవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.